**V.L. Indira Dutt**
**President**

**WORLD TELUGU FEDERATION (WTF)**
'Ankur Plaza', 113, G.N. Chetty Road,
T. Nagar, Chennai - 600 017, India.
Phone : 91-044-28152191
Telefax : 91-044-28153737
E-mail : worldtelugu@vsnl.com
Website : www.worldtelugu.org

RES. : # 2, Dr. P.V. CHERIAN CRESCENT, EGMORE, CHENNAI - 600 008, INDIA. * ✆ : 66772609, 66772610 * FAX : 66772680 * E-MAIL : jmd@kcp.co.in

సమాఖ్య సభ్యులకు నమస్కారం!

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా మనమంతా కరోనా వైరస్ మహమ్మారిని ఎదుర్కొంటున్నాం. ఈ విపత్కర పరిస్థితుల్లో మనం, మన కుటుంబ సభ్యులం ఆత్మస్థైర్యాన్ని, మనోబలాన్ని కలిగి వుండాలి. శారీరక ఆరోగ్యాన్ని, రోగ నిరోధక శక్తిని, మానసికోల్లాసాన్ని పెంపొందించుకోవాలి. ఇందుకు భారతీయుల, మరీ ముఖ్యంగా మన తెలుగు వారి సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు ఎంతో మేలయినవని, కరోనా వైరస్ బారినపడకుండా రక్షణ కవచంలా ఉపయోగపడతాయని ప్రపంచ దేశాలు గుర్తించి, ఆచరించటం మన సంస్కృతి, సంప్రదాయాల్లోని శాస్త్రీయతను తెలియజేస్తున్నది.

ప్రపంచ తెలుగు సమాఖ్య అధ్యక్షురాలిగా నేను, కార్యనిర్వాహకవర్గంలోని ప్రతి ఒక్కరు మీయొక్క, మీ కుటుంబ సభ్యుల యొక్క ఆరోగ్య క్షేమాలను, కుటుంబ ఆనందాన్ని కాంక్షిస్తున్నాం. ఈ విపత్కర కాలంలో మన కుటుంబ సభ్యుల ఆరోగ్యమే మహా భాగ్యం.

కోవిడ్-19ను ఎదుర్కొనుటకు భారత ప్రభుత్వ ఆరోగ్య సంస్థలు నిర్దేశించిన సూచనలను, ఆరోగ్య సూత్రాలను మనం పాటిస్తూ, తోటివారికి సాయపడుతూ, సమాజం బాగుంటేనే మనం కూడా బాగుంటామనే స్ఫూర్తితో - **'సంఘీభావమే బలం'** అన్న ప్రపంచ తెలుగు సమాఖ్య ఆదర్శాన్ని ఆచరిద్దాం. ఆత్మబలంతో కలసికట్టుగా కరోనా మహమ్మారిని ఎదుర్కొందాం.

॥ సర్వేజనాః సుఖినో భవంతు ॥

మీ శ్రేయోభిలాషి

వి.ఎల్. ఇందిరాదత్

**(డా॥ వి.ఎల్. ఇందిరాదత్)**